# విజ్ఞాన్స్ అధ్యాపకుడికి పీహెచ్‌డీ

చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ కన్వెన్షనల్ ఇంజినీరింగ్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెకానికల్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎండీ ఫయాజ్ అహ్మద్‌కు అలహాబాద్‌లోని మోతిలాల్ నెహ్రూ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పీహెచ్‌డీ పట్టా అందజేసిందని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ '' డెవలప్‌మెంట్ ఆఫ్ స్మార్ట్ క్వాడ్‌కాప్టర్ ఫర్ ఇనెస్పెక్షన్ ఆఫ్ ఓవర్‌హెడ్ పవర్ ట్రాన్స్‌మిషన్ లైన్స్ ₹ అనే అంశంపై పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు ఎన్ఐటీ అలహాబాద్‌లోని మెకానికల్ డిపార్ట్‌మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ జేసీ మొహంతా గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈయన తన పరిశోధనలో భాగంగా మొత్తం 4 ఎస్‌సీఐ, 1 ఈఎస్‌సీఐ జర్నల్ పబ్లికేషన్, 3 ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ పేపర్లు పబ్లిష్ చేశారని తెలియజేసారు. పీహెచ్‌డీ పట్టా పొందిన ఎండీ ఫయాజ్ అహ్మద్‌ను విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

**ఫోటోరైటప్ :** పీహెచ్‌డీ పట్టా పొందిన ఎండీ ఫయాజ్ అహ్మద్‌ను అభినందిస్తున్న విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్